నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రంగారెడ్డి

సోమవారం 23 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 23, 2023

RANGAREDDY

పేజీలు : 12
PAGES



## జిల్లా ప్రజలకు.. విజయ దశమి శుభాకాంక్షలు



**మంత్రులు సబితాఇంద్రారెడ్డి, పట్నం మహేందర్‌రెడ్డి**

రంగారెడ్డి, అక్టోబర్ 22(నమస్తే తెలంగాణ) : రంగారెడ్డి జిల్లా ప్రజలకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి, రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గనుల శాఖల మంత్రి పట్నం మహేందర్‌రెడ్డిలు విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. జగన్మాత ఆశీస్సులతో ప్రతి కుటుంబం సిరి సంపదలతో, ఆయురారోగ్యాలతో విలసిల్లాలని అభిలాషించారు. ప్రతి ఒక్కరి ఆశలు ఫలించి, ఆశయాలు నెరవేరాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి, దుష్ట శక్తులపై దైవ శక్తుల విజయానికి ప్రతీకగా జరుపుకొనే పండుగ విజయ దశమి అని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో విజయదశమి స్ఫూర్తిని రానున్న రోజుల్లోనూ కొనసాగిస్తామన్నారు. జిల్లాకు చెందిన రైతులు, యువత, వ్యాపారులు, మహిళలు ఇతర అన్ని వర్గాల వారు బాగుండాలని మంత్రులు కోరుకున్నారు.

# అన్నదాతకు.. మరింత సాయం

మ్యానిఫెస్టోలో రూ.16వేలకు రైతుబంధు సాయం పెంపు



- అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు
- రైతన్నకు పెట్టుబడి చింతలేకుండా చేయూత
- ప్రస్తుతం ఎకరాకు ఏడాదికి రూ.10 వేల సాయం
- ఇప్పటివరకు జిల్లాకు రూ.3,337కోట్ల సాయం
- జిల్లాలో మూడింతలు పెరిగిన సాగు విస్తీర్ణం
- బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోపై సర్వత్రా హర్షం

ఆరుగాలం కష్టపడే అన్నదాత కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తున్నది. గతంలో సాగు పనులు ప్రారంభం నుంచి పంట చేతికొచ్చేదాక పెట్టుబడులు తడిసిమోపెడై అన్నదాత అప్పుల సుడి గుండంలో చిక్కుకుని ఆగమయ్యేవాడు. రైతుల కష్టాన్ని గుర్తెరిగిన సీఎం కేసీఆర్ చేయూతనందించి గట్టెక్కించాలన్న సదుద్దేశంతో ప్రస్తుతం రైతుబంధు పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తూ ఎకరాకు రూ.10 వేల సాయాన్ని అందజేస్తున్నారు. ఇప్పటివరకు జిల్లాలో 11 విడుతల్లో రూ.3,337 కోట్ల రైతుబంధు సాయాన్ని అందజేసింది. దీనికితోడు సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు తదితర వాటిని ప్రభుత్వం ఇస్తూ వెన్నుదన్నుగా నిలుస్తున్నది. రైతు ఏ కారణం చేత మృతి చెందినా ఆ కుటుంబానికి భరోసానిచ్చేలా రైతుబీమా పథకాన్ని అమలు చేస్తున్నది. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రైతన్నకు మరింత చేయూతనందించాలని రైతుబంధు సాయాన్ని రూ.16వేల పెంచుతూ మ్యానిఫెస్టోలో చేర్చింది. అన్నివిధాలుగా ఆర్థిక సాయానికి తోడుగా సాగునీటి కోసం ప్రాజెక్టులు, చెక్‌డ్యాంల నిర్మాణం, 'మిషన్ కాకతీయ' చెరువులు, కుంటల పునరుద్ధరణతో నీటి నిల్వలు పెరిగి జిల్లాలో సాగు విస్తీర్ణమూ పెరిగింది. వ్యవసాయానికి ప్రాధాన్యతనిస్తూ రూపొందించిన మ్యానిఫెస్టోపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది.

– రంగారెడ్డి, అక్టోబర్ 22 (నమస్తే తెలంగాణ)

**మన కోసం మ్యానిఫెస్టో**

8



# ముమ్మరంగా చేరికల పర్వం

- కాంగ్రెస్, బీజేపీ పార్టీలను వీడుతున్న ముఖ్య నాయకులు, కార్యకర్తలు
- బీఆర్‌ఎస్‌లోకి ఊపందుకున్న చేరికలు
- రోజురోజుకూ పెరుగుతున్న బలగంతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజం
- సీఎం కేసీఆర్ వ్యూహాత్మక ఎత్తుగడలతో కంగుతింటున్న ప్రతిపక్షాలు
- పోటీ ఏకపక్షమేనంటూ జనం చర్చలు

సెంటర్ స్ప్రెడ్‌లో..

బీఆర్‌ఎస్ పార్టీలోకి ముమ్మరంగా చేరికల పర్వం కొనసాగుతున్నది. ఎన్నికలు సమీపిస్తుండడంతో రోజురోజుకూ బీఆర్‌ఎస్‌లోకి ప్రవాహంలా ఇతర పార్టీలవారు వచ్చి చేరుతున్నారు. సీఎం కేసీఆర్ వ్యూహాత్మక ఎత్తుగడలతో ప్రతిపక్షాలు కంగుతింటున్నాయి. కాంగ్రెస్, బీజేపీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీలను వీడుతున్నారు. దీంతో గులాబీ పార్టీకి బలం, బలగం పెరుగుతుండడంతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజం నెలకొంటున్నది. బీఆర్‌ఎస్ అధినేత ముందుగానే అభ్యర్థులను ప్రకటించడంతో వారు వెంటనే కార్యరంగంలోకి దిగారు. మంత్రి సబితాఇంద్రారెడ్డితో పాటు ఎమ్మెల్యేలు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, అంజయ్యయాదవ్, జైపాల్‌యాదవ్, కాలె యాదయ్యలు ఒక దఫా నియోజకవర్గాలను చుట్టి వచ్చారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలకు రంగారెడ్డి జిల్లావాసులు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారు. కుమ్ములాటల కాంగ్రెస్, క్యాడరేలేని బీజేపీలు ఖాళీ అవుతుండడంతో పోటీ ఏకపక్షమేనని జనం చర్చించుకుంటుండడం విశేషం.

– రంగారెడ్డి, అక్టోబర్ 22 (నమస్తే తెలంగాణ)



ఆర్కే పురంలో బీఆర్‌ఎస్‌లో చేరినవారితో మంత్రి సబితారెడ్డి

ఉమ్మడి జిల్లాలో ఆదివారం సద్దుల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. మహిళలు గౌరమ్మకు పూజలు చేసి గ్రామాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద బతుకమ్మలను ఉంచి 'చిత్తూ చిత్తూల బొమ్మ... శివుని ముద్దుల గుమ్మ', 'ఏమేమి పువ్వొప్పునే గౌరమ్మ... ఏమేమి కాయొప్పునే గౌరమ్మా... అంటూ ఆడిపాడారు. రంగురంగుల పూలతో చేసిన బతుకమ్మలు చూపరులను ఆకట్టుకున్నాయి. చిన్నారులు పటాకులు కాల్చుతూ సందడి చేశారు. అనంతరం బతుకమ్మలను గ్రామాల సమీపంలోని చెరువుల్లో నిమజ్జనం చేసి, ఒకరికొకరు వాయినాలను ఇచ్చిపుచ్చుకున్నారు.

లోపలి పేజీల్లో..





శంకర్‌పల్లి మండలంలోని పత్తేపురం గ్రామంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

# పూలజాతర

అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ